విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శనివారం 09, మార్చి - 2024 4 పేజీలు



ఎస్టీయు ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎస్టియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి నెల్లూరు నగరంలోని మల్లెల సంజీవయ్య మున్సిపల్ హై స్కూల్ నందు ఎస్టియు నాయకులు మహిళా దినోత్సవ వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు హెచ్ఎం హైమావతి అధ్యక్షత వహించగా ఎస్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్‌బాబు రాజ మనోహర్‌లు మాట్లాడుతూ దేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే బాలికల విద్య అభివృద్ధి కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు మహిళలు ఉన్నత విద్యలలో అభ్యసించిన నాడే సాధికారత ఏర్పడుతుందన్నారు. ఈ ఎస్టియు మహిళా ఉపాధ్యాయుల సమస్యలపై మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అందుకోసం రాజీలేని పోరాటం చేసేందుకు ఎస్టియు సిద్ధంగా ఉంటుందని వారు అన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళ ఉపా ధ్యాయురాలను ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఆర్థిక కార్యదర్శి కె నరసింహ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మోహన్ రావు నాగేశ్వరి విజయలక్ష్మి పద్మశ్రీ భారతి తదితరులు పాల్గొన్నారు.

20 నుండి తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు- ఆర్డీఓ ఎ.మలోల

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఈ నెల 20నుండి 31వ తేదీ వరకు జరగనున్న తల్పగిరి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో అధికారులందరూ కలిసికట్టుగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విజయవంతం చేయాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ. మలోల సూచించారు.గురువారం నగరంలోని రంగనాయకులపేటలో వెలసివున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై ఆర్డీవో వివిధ ప్రభుత్వ శాఖలఅధికారులతో సమన్వయసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నగరంలో పినాకిని నదీ తీరాన వెలసి ఉన్నఉత్తర శ్రీరంగ క్షేత్రంగా కీర్తించబడే క్షేత్రాదీశులు శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు అంగరంగవైభవంగాజరగనున్నాయన్నారు.ఈ ఉత్సవాలను అన్ని ప్రభుత్వ శాఖలు వారికి అప్పగించిన పనులనుబాధ్యతాయుతంగానిర్వహించి ఉత్సవాలనువిజయవంతం చేయాలని సూచించారు. ఉత్సవాలను వేద, దివ్య, ప్రబంధ గోష్టి యుక్తంగా విద్యుత్ దీపాలంకరణతో, విశేష పుష్పాలంకరణతో భాగవతజన నయనానందకరంగాలోకకళ్యాణార్థమై అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఉత్సవాల్లో భాగంగా వచ్చే మార్చి 20 వ తేదీ అంకురార్పణ జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో ముఖ్యంగా24న హనుమంత వాహనం,25న బంగారు గరుడ సేవ,26కల్యాణోత్సవం, 27 రథోత్సవం,

2

లింగవివక్ష లేని సమాజంతోనే సమస్యల పరిష్కారం : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : లింగ వివక్షమన మనసుల్లోకి రానిఆలోచనా ధోరణిలో మార్పు రావాలిరోజున సమాజంలో చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. అంత ర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన, అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన 7 మంది మహిళలకు పుర స్కారాలు అందజేశారు.మహిళా సాధికారత రావాలంటే సమాజం ఆలోచనా ధోరణిలో మార్పు రావాలన్న వెంకయ్యనాయుడు, సామాజిక, ఆర్థిక, రాజకీయ, ప్రజా జీవితాల్లో మహిళల చురుకైన పాత్ర ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనేక దేశాల్లో మహిళ సాధికారత విషయంలో గణనీయమైన పురోగతి ఉన్నా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మాత్రం ఇంకా సాధించాల్సిన సవాళ్ళు చాలా ఉన్నాయని అభిప్రాయ పడ్డారు. ప్రపంచ జీడీపీ సగటులో మహిళల వాటా 37 శాతం కాగా, మహిళల్ని గౌరవించే భారత్ లాంటి దేశాల్లో ఇది 18 శాతం లోపే ఉండడం విచారకరమన్న ఆయన, మహిళల భాగస్వామ్యం లేకుండా మరింత పురోగతి సాధ్యం కాదని, ఆత్మనిర్భర భారత్ నిర్మాణంలో వారి పాత్ర అత్యంత కీలకమని, వివిధ రంగాల్లో వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వర్ణభారత్ ట్రస్ట్ - వెంకటాచలం, నారాయణ మెడికల్ కాలేజ్ - నెల్లూరు, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ - హైదరాబాద్ సంయుక్త నిర్వహణలో కాన్సర్, నరాలు, మానసిక వ్యాధులు, కీళ్ళు, ఎముకలు, చెవి, ముక్కు, కంటి, గొంతు, చర్మ, గర్భకోశ, సాధారణ వ్యాధులకు సంబంధించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఆయన, ఈ సౌకర్యాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్యశిబిరంలో సేవలు అందిస్తున్న యువ వైద్యులను అభినందించిన ఆయన, గ్రామీణ ప్రాంతాలకు %--% పేదలకు వైద్య సలహాలు అందించేందుకు ప్రతి వైద్యుడు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులే అనేక వ్యాధులు కారణం అవుతున్నాయన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు, ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే సంప్రదాయ ఆహారపు అలవాట్ల దిశగా ప్రతి ఒక్కరూ దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ప్రకృతిని నిర్లక్ష్యం చేయటం కూడా ప్రస్తుత సమస్యలకు కారణమన్న ఆయన, సూర్య రశ్మిలో ఉండడం ద్వారా, చంద్రుని వెన్నెలను ఆస్వాదించటం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. ప్రకృతిని ప్రేమించటం, ప్రకృతితో కలిసి జీవించటం వల్ల అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. దీనితో పాటుగా ప్రస్తుతం ఎలక్ట్రానిక్ పరికరాల కారణంగా అనేక సమస్యలు ఎదురౌతున్నాయని, కుటుంబంలో సానుకూల వాతావరణం ద్వారా వీటి వినియోగాన్ని తగ్గించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు.

సర్వేపల్లిలో 100 ఆలయాలు నిర్మాణం : మంత్రి కాకాణి

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో 100 ఆలయాలను నిర్మించాలని ఇప్పటికే 70 ఆలయాలను నిర్మించినట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా కృష్ణపట్నం శ్రీ కామాక్షి సమేత మనుమ సిద్దేశ్వర ఆలయంలో కుమార్తె పూజిత రెడ్డితో కలిసి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం గ్రామాన్ని ఆధ్యాత్మికత ప్రాంతంగా చేయాలన్న ఆలోచన తనలో ఉందన్నారు. ఇప్పటికే శ్రీ రుక్మిణి సమేత సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఆగమ శాస్త్రం ప్రకారం పండితులతో, గ్రామస్తులతో చర్చించి శ్రీ కామాక్షి సమేత మనము సిద్దేశ్వర ఆలయాన్ని కూడా పున నిర్మిస్తామన్నారు. ఆలయాల ఆస్తుల విలువ పెరుగుతోందని ప్రస్తుతం మనుమసిద్దేశ్వర స్వామికి బంగారు కవచం, అమ్మవారికి బంగారు చీర చేయాలని సంకల్పించామన్నారు.ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తాను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్దన్ రెడ్డిని కోరారు. ఇప్పటికే స్వామివారికి మహాశివరాత్రి సందర్భంగా అభిషేకాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పెదపాలెం సుబ్బ య్య, ఆలయ కమిటీ సభ్యులు, ఎంపీపీ గండవరపు సుగుణ, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, నెల్లూరు శివప్రసాద్, రాగాల వెంకటేశ్వర్లు, రాగాల కోదండయ్య, సుబ్బయ్య, ప్రసాద్ శర్మ,, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పాముల సీనయ్య, మామిడాల సీనయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా వేమిరెడ్డినిగెలిపించండి

మాజీ మంత్రి నారాయణ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు బారాషహీద్ రొట్టెల పండుగను. రాష్ట్ర పండుగగాచేసిన ఘనతతెలుగుదేశం ప్రభుత్వందేనని మాజీ మంత్రి, నారాయణ తెలిపారు.బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగాఆయన 42,43 డివిజన్లలోని డైకాస్రోడ్డుమేకలదొడ్డి,పెద్దబజార్. కుమ్మరి వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్‌లోని ప్రతీ షాప్‌కి, ఇంటికెళ్లి.బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కర పత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం - జనసేన పార్టీలకు అండగా నిలవాలని ప్రజల్ని అభ్యర్థించారు.అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు సిటీలో ఏ డివిజన్ కెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు.405 సంవత్సరాల చరిత్ర కలిగిన బారా షహీద్ దర్గాను టీడీపీ ప్రభుత్వంలోనే ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేశామనిగుర్తు చేశారు. కేవలంరొట్టెల పండుగకి 4 లక్షలు జనాభాను.అన్నీ వసతులు ఏర్పాటు చేసి...సుమారు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే విధంగా చేయడం జరిగిందన్నారు. బారాషహీద్ దర్గా రొట్టెల పండుగను రాష్ట్ర పండుగ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వందేనని చెప్పారు. అలాగే అధ్వా నంగా ఉన్న మటన్ మార్కెట్‌ను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి బ్రహ్మాండగా తయారు

2

మభ్య పెట్టే పథకాలు మాకు వద్దు...ఉచిత విద్య, వైద్యం అందించాలి ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యావంతులుగాతయారయ్యేందుకు విద్యను, ఆరోగ్యంగా జీవించేందుకు వైద్యాన్ని ఉచితంగాఅందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్. మున్నా డిమాండ్ చేశారు. స్థానిక 54 డివిజన్ వెంకటేశ్వర జనార్ధన్ రెడ్డి కాలనీ సిపిఐ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మభ్యపెట్టే పథకాలు మాకొద్దని అభిప్రాయం వ్యక్తం చేశారు. రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని ఆరోగ్యశ్రీ (హెల్త్) కార్డ్‌ను ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. రోగికిఅవసరమైన మేర పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా, ప్రభుత్వ వైద్యశాలలలో రోగులకు కావలసిన అన్ని రకాల వైద్య మిషన్ లు, పరికరాలు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే విద్యావంతులుగా తయారయ్యేంత వరకు ప్రతి ఒక్కరికి విద్యను ఉచితంగా అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.వైసిపి,టిడిపి, కాంగ్రెస్ ఏ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రజలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలన్నారు. దాంతో రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా, పేదరికం నిర్మూలన అవుతుందని అన్నారు. అలాగే అనారోగ్యం బారినపడి వైద్యశాలలకు వెళుతుంటే, రోగుల నుండి లక్షల రూపాయలను మెడికల్ మాఫియా నిర్వాహకులు దోచుకుంటున్నారని తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయన్నారు. ఆ మాఫియానుపూర్తిగా నిర్మూలించాలంటే ఉచితంగా వైద్యం అందించాలని అభిప్రాయం

2

20 నుండి తల్పగిరి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు- ఆర్డీఓ ఎ.మలోల

(మొదటి పేజీ తరువాయి)

31న తెప్పోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని చెప్పారు.జిల్లా నుండే కాక వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు విరివిగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న దృష్ట్యా వారికి ఎలాంటి అసౌకర్యం కలగ కుండాఅన్నిఏర్పాట్లుపకడ్బందీగా చేయాలన్నారు.ముఖ్యంగా వేసవి కాలం కాబట్టి ఆలయంలో చలువ పందిళ్లు మంచినీటి సరఫరా పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా క్యూ లైన్లు, విద్యుత్ అలంకరణ, ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, పారిశుధ్యం,ఉచిత ప్రసాదాల వితరణ ఏర్పాటు చేయాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని ముందుగానియమించుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి ఒక పోలీస్ అవుట్ పోస్ట్ను, మహిళ పోలీసులను కూడా ఏర్పాటు చేయాల న్నారు.ముఖ్యంగా రథోత్సవం, తెప్పోత్సవం రోజుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. రైల్వే గేటు వద్ద నుండి సంతపేట నాలుగు కాళ్ల మండపం వరకు ప్రమాదాలు నివారించేందు కోసంపోలీస్ బందోబస్తు,రోప్ పార్టీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దారులు మళ్లించాలన్నారు. రైల్వే గేటు నుండి నాలుగు కాళ్ళ మండపం వరకు, దేవస్థానం నుండి పెన్నా నది వారధి వరకు రహ దారులు అన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు బ్లీచింగ్ చేయాలన్నారు. వీధి దీపాలు, దేవస్థానం వెనుకవైపు, పెన్నా నది వారధి దగ్గర ఫ్లడ్ లైట్లు, మంచినీటి సరఫరా కోసం ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని తాత్కాలిక స్నాన గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని రథం తిరుగు రహదా రుల్లో ఆక్రమణలు, వేగనిరోధకాలను తొలగించాలని గుంతలను పూడ్చాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా అందించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. రథోత్సవం రోజున రథం తిరిగే ప్రాంతంలో అడ్డుగా ఉన్న విద్యుత్ తీగలను, టెలిఫోన్ తీగలను తొలగించాలన్నారు. అవసరమైనంత విద్యుత్ శాఖ సిబ్బందిని దేవాల యం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. పెన్నా నది స్నాన ఘట్టం వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు.రథము, తెప్ప సజావుగా ఉన్నవో లేదో పరిశీలించి ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వాలన్నారు. బ్రహ్మోత్సవాలు మొదలైనప్పటినుండి ముగిసేంత వరకు ఒక ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రాథమిక చికిత్స మందులతో పాటు దేవస్థానం వద్ద ఒక అంబులెన్స్ను అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులందరూ స్వామివారిని దర్శించు కుని వారి కృపకు పాత్రులు కావాలని ఆర్డీఓ కోరారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆర్డిఓ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో తల్పగిరి రంగనాథ స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మంచికంటి శ్రీనివాసులు, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అందించాలి ఏఐవైఎఫ్

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో పేద, మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్ష పండులా కార్పొరేట్ విద్య ఉందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు కన్నా మెండుగా, ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి విద్యను బోధించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అడగకుండా ఇచ్చే ఉచిత పథకాలకన్నా, నిత్యవసరంగా కావాల్సిన విద్యా, వైద్యం పూర్తిస్థాయిలో ఉచితంగా ప్రభుత్వం అందజేసే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో షేక్.బాదుల్లా,అల్తాఫ్, ఖాదర్,గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా వేమిరెడ్డినిగెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

చేశామన్నారు. దుస్తుల మార్కెట్ను అన్నీ వసతులు సమకూర్చి వ్యాపారస్తులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. కోటమిట్ట షాదీ మంజిల్ ను కూడా సూపర్గా రెడీ చేశామన్నారు. అదే విధంగా ఈ డివిజన్లోని ముస్లిం మహిళల కోసం కాలేజీని, గర్భిణీల కోసం హాస్పిటల్ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలా 2014 నుంచి 2019 వరకు నెల్లూరు సిటీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. మా ప్రభుత్వం ఉండి ఉంటేఅండర్ గ్రౌండ్ డ్రైనేజీని కూడా పూర్తి చేసేవారమన్నారు. ఫాగింగ్ చేసినాలేదా ఇంకేమైనా మందులు కొట్టినా దోమలు పోవనిదోమల నివారణకు ఒకటే మార్గమనిఅదే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ అని చెప్పారు. 550 కోట్లతో తెచ్చినఈ ప్రాజెక్టు దాదాపు90శాతం పూర్తయిపోయిందనికేవలం పది శాతమే మిగిలి పోయిందన్నారు. ఎలక్షన్ కోడ్ రావడంతోనే అది ఆగిపోయిందన్నారు. మళ్లీ వచ్చిన ఈ ప్రభుత్వం దానిని పక్కన పెట్టేసిందన్నారు. అదే ఈ వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటేదోమలు లేనినెల్లూరునగరంగామారేదన్నారు. అలాగే రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని..పేదలందరికి మంచినీటిని అందించాలన్న మంచి ఉద్దేశంతోనే.. రూ. 550 కోట్లతో సంగం నుంచి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టును చేశామన్నారు. నేను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ఎంపీగా పోటీ చేస్తు న్నామని....మా ఇద్దరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అధికా రంలోకి రాగానే. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు.

11న శాయాజిరావు గైక్వాడ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : మహోన్నత వ్యక్తులలో ఒకరైన విద్యాదాత బరోడా మహారాజైన శాయాజిరావు గైక్వాడ్ జయంతి వేడుకను ఈ నెల 11వ తేదీన నిర్వ హిస్తున్నట్లు, జయప్రదం చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మిషన్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.ప్రవీణ్ కుమార్ కోరారు. స్థానిక కలెక్టరేట్ సమీపంలోని ప్రెస్క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ను చదివించిన గొప్ప వ్యక్తి, విద్యాదాత శాయాజిరావు గైక్వాడ్ అని తెలిపారు. అటువంటి గొప్ప వ్యక్తి జయంతిని నగరంలోని దుర్గామిట్ట దగ్గరనున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో సాయంత్రం నాలుగు గంటలకు జయంతి వేడుక జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఆధ్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. విద్యావంతులు, మేధావులు, సంఘ సంస్కర్తలు, విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొని వేడుకను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మిషన్ వర్కింగ్ చైర్మన్ వై.రామకృష్ణయ్య, చైర్మన్ కే.తిరువల్లూరు తదితరులు పాల్గొన్నారు.

రాపూరు మండల శైవక్షేత్రాలలో పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవ క్షేత్రాల్లో శివునికి అభిషేకాలు పూజలు హెూమాలు అర్చకులు,పండితుల వేదమంత్రాల తో శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తినవి రాపూరు పట్టణంలోని శివాలయంలో(శ్రీ పార్వతీ వర్ధిని సమేతా రామనాధే శ్వర స్వామి దేవస్థానం)లో ప్రధానం అర్చకులు కారంచేడు వేంకటేశ్వర్లు, కారంచేడు రామనాథేశ్వర శర్మ(రాము),కారంచేడు దుర్గా స్వాములు ఉదయం అభిషేకాలు,శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలయ ప్రాంగణం భక్తులతో కిట కిటలాడింది,మండలంలోని ఆకిలి వలస గ్రామ సమీపంలో ఆడవి లో వెలసి యున్న శ్రీ బుగ్గేశ్వరస్వామి ఆలయంలో ఆకిలి వలస సర్పంచ్ చెన్ను పెంచలరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్ష ణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన ఆలయ ప్రధాన అర్చకులు సీతారామయ్య స్వామి ఆధ్వార్యాన అర్చకులు పండితులచె శివుని అభి షేకాలు, ప్రత్యేక పూజలు,హెూమాలు నిర్వహించారు,పై కార్యక్రమాలు నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైఎ స్ఆర్ సిపి పరిశీలకులు,జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చెర్మన్ మె ట్టుకూరు ధనుంజయ రెడ్డి దంపతు లు,ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచ లకోన దేవస్థాన పాలకవర్గమాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి దంప తులు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్ర దేవస్థాన ప్రదాన ఆర్చకులు గుండ్లూరు సీతారామయ్య స్వామి దంపతులు,చెన్ను భాస్కర్ రెడ్డి దంపతులు, డాక్టర్ చెన్ను క్రిష్ణ కిషోర్ రెడ్డి దంపతులు,ఆకలి వలస గ్రామస్తులు జరిగినా అన్ని కార్యక్రమలకు ఒక్కొక్క కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నిర్వహించారు ఈ కార్యక్రమాలకు పోటెత్తిన భక్త జనం.

లింగసముద్రంమండలంలో ఘనంగా శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-లింగసముద్రం: మండలంలో మహాశివరాత్రి పండుగ వేడుకలను భక్తులు ప్రజలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని మొగలిసెల్ల గ్రామంలో కొలువుతీరి ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారి దేవాలయం లింగసముద్రంలో విరాజిల్లుతున్న శ్రీ తిరుమల శెట్టి కోటయ్య దేవాలయానికి భక్తులు పోటెత్తారు ఈ సందర్భంగా ఆ దేవాలయాల్లో శివనామస్మరణలు మారుమోగాయి పండుగ సందర్భంగా రెండు ప్రాంతాల్లోని దేవాలయాలకు వేలాది సంఖ్యలో భక్తులు చేరుకొని దత్తాత్రేయ స్వామి వారిని కోటయ్య స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు దత్తాత్రేయ స్వామి దేవాలయంలో వంశపారంపర్య ధర్మకర్త నాగేంద్రప్రసాద్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణతో ఏర్పాటు చేశారు మరోవైపు కందుకూరు కావలి ఆర్టీసీ డిపోల నుండి రెండు దేవాలయాలకు ప్రత్యేక హెూస్ సర్వీసులను డిపో యాజమాన్యాలు నడిపాయి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్నదానం తాగునీరు మజ్జిగ టిడిపి వైసిపి పార్టీల నాయకులు అందజేశారు దేవాలయాల్లో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరించాయి పండుగ సందర్భంగా వెలసిన దుకాణాలు జనసందడితో కోలాహలంగా మారాయి.

మహాశివరాత్రి సందర్భంగా పెనుబర్తిలో శ్రీ కామాక్షి ఉండి మహేశ్వర కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మం దలం లోని పెనుబర్తి గ్రామంలో మ హాశివరాత్రి సందర్భంగా మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖులు పెనుబ ర్తి స్థానికులు కొప్పల లీలా మోహన్ రెడ్డి ప్రత్యక్షపర్యవేక్షణలోవారిఆధ్వా ర్యంలో శ్రీ కామాక్షి ఉడిమేశ్వర స్వా మి వారికి ప్రత్యేకపూజలు, కళ్యా ణం,హెూమం, అన్నదాన కార్యక్రమం, భక్తులు శివనామ స్మరణతో వెద పం డితుల వెద మంత్రాలతోఅంగరంగ వైభ వంగా జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు,చుట్టు పక్కల గ్రా మ భక్త జనం పాల్గొన్నారు.

12న వైయస్సార్ చేయూత చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-లింగసముద్రం: లింగసముద్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 12న వైఎస్ఆర్ చేయూత నగదు చెక్కుల పంపిణీ కార్యక్రమం కందుకూరు శాసనసభ్యులు మహిధర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని ఏటీఎం తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

సిద్ధం సభ ద్వారా ముఖ్యమంత్రి సందేశం ప్రజలకు అందించాలి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మేదరమెట్ల దగ్గర ఈనెల పదో తారీఖున జరుగుతున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని, కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ సిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు స్థానిక రోడ్లు,భవనాలు అతిధి గృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివృద్ధి వలన ప్రజా జీవితంలో మార్పులు కనపడుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవా త్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టి అవినీతి, పక్షపాత వైఖరి లేకుండా లబ్దిదారులకు నేరుగా పథకాలను అందించడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమం ద్వారా పేద లకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి స్వంత గృహం ఏర్పాటు చేశారు. విద్యా, వైద్య రంగంలో విశేష కృషి చేస్తున్నారు. నాడు నేడు కార్య క్రమం ద్వారా పాఠశాలలు కళాశాలలు బాగుపడిన తీరు అమోఘం. దేశంలో ఏ రాష్ట్రం కల్పించ లేని విధంగా యువతకు ఉద్యోగావ కాశాలు కల్పించారు. తీర ప్రాంతంలో పోర్టులు, హార్బర్ లు నిర్మాణం చేపట్టి పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డికే చెందినది. సాగు నీటి ప్రాజెక్టులు అనుకున్న సమయానికి అనుకున్నట్లు పూర్తిగావించి జాతికి అంకితం చేసిన మహనుభావుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మీ ఇంట్లో మేలు జరిగితేనే ఓటు వేయమని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అం దుకే నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని కందు కూరు అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. సిద్ధం సభలో జగన్మోహన్ రెడ్డి రాబోయే ఐదేళ్ల కాలంలో ఏమి చేస్తాడో మ్యానిఫెస్ట్ ద్వారా ప్రజలకు వివరించి చెప్పుతారన్నారు. సిద్ధం సభను యువత, మహిళలు,రైతులు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి భారీగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నా రన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్ సిపి పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జెసి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, యస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణమాల అయ్యన్న, కన్వీనర్ కందగడ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-ముత్తుకూరు:అదాని కృష్ణపట్నం పోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోజాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కృష్ణపట్నం గ్రామం లో శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి అదాని ఫౌండేషన్ హెచ్ ఓ డి .రాజేష్ రంజన్ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదగా విజే తలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళి, రమేష్, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి, అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్. షాహుల్ హమీద్, అర్దవా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి సన్నిధిలో కాకర్ల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు సంజీవ శిఖరం పై వెలసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామిని శుక్రవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయగిరి నియోజక వర్గం టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ దర్శించుకొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆలయ లాంఛనాలతో సత్కరించి కాకర్ల సురేష్ గోత్ర నామదేయాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.ఈ సందర్భంగా ఉదయగిరి మాజీ శాసన సభ్యులు కంభం విజయ రామిరెడ్డి కాకర్ల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కాకర్ల సురేష్ ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీకుర్తి.రవీంద్ర బాబు, మాజీ జడ్పీటిసి చీదర్ల.మల్లికార్జున,ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన లైఫ్ లైన్ ఫౌండేషన్

విశాలాంధ్ర - నెల్లూరు : కొండాపురం మండలంలోని సాయిపేటలో ఉన్న దామా చిన్నబాబు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. పరీక్షలకు అవసరమైన అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, స్కేళ్లు, హాల్‌టికెట్ కవర్లు అందజేసారు.ప్రధానోపాధ్యుడు బాలకృష్ణయ్య మాటాడుతూ గత కొంత కాలంగా లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ నవీన్ ఆయన తండ్రి జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు ఈ సామాగ్రిణి పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా నవీన్కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతీ విద్యార్థి నిబద్ధతతో చదువుకోవాలని, పట్టుదలతో సాధిస్తే విజయం సొంతమవుతుందని, కష్టపడి చదివి అందరూ ఉత్తీర్ణులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమములో సోమినేని రాజా, పాతశాల కమిటి చైర్మన్ కలజులపాటిశ్రీనివాసులు,మహేష్,ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి ఇంటూరి విరాళం

విశాలాంధ్ర- వలేటి వారి పాలెం :మండలంలోని కలవళ్ల గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలన్న గ్రామస్తుల అభ్యర్థనతో కందుకూ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తనవంతుగా 2,01,116 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు మన్నం అయ్యప్ప నాయుడు, స్వర్ణ మాధవరావు, పచ్చవ శ్రీనివాసులు, గౌరనేని సత్యనారాయణ, మోదేపల్లి రామదాసు, అబ్బూరి రమేష్, స్వర్ణ వినోద్, అబ్బూరి సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

భక్తులకు మజ్జిగప్యాకెట్లు, తాగునీరు పంపిణీ

విశాలాంధ్ర- లింగ సముద్రం : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, దైవదర్శనానికి వచ్చే భక్తుల కోసం... కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో..లింగసముద్రం గ్రామంలోని తిరుమణి శెట్టి కోటయ్య మందిరం, మొగిలిచర్లలోని శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద భక్తులకు ఉచితంగా తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు.

విగ్రహాల ఏర్పాటుకు 2.5 లక్షల విరాళం

విశాలాంధ్ర-ఉదయగిరి : నియోజకవర్గ పరిధిలోని సీతారామపురం మండల కేంద్రంలో ఏడుగురు మహనీయుల విగ్రహాలు ఏర్పాటుకు నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి తనయుడు అభినయ రెడ్డి 2.5 లక్షలు విరాళం ఇచ్చారు. శుక్రవారం దుత్తలూరు లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కలివెల ఏలిషా కుమార్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఏలీషా కుమార్ అవినీతికి కృతజ్ఞతలు తెలిపారు.

శివనామ స్మరణ తో మారుమోగిన శివాలయాలు

విశాలాంధ్ర - ఉలవపాడు :మండలంలోని శివాలయాలు శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివనామ స్మరణతో మారుమోగాయి.మన్నేటికోట అమరలింగేశ్వర స్వామి ఆలయం తెల్లవారుజాము నుండే భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉలవపాడులోని నీలకంటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.కరేడులోని శ్రీ కాళహస్తీశ్వరా ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. రాజుపాలెం,చాకిచర్ల శివాలయాలు భక్తులు తో కిక్కిరిసిపోయాయి.

మహిళలకు అధికారం, గౌరవం టీడీపీ తోనే సాధ్యం

- కావలి అసెంబ్లీ టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : మహిళలకు అధికారం, గౌరవం టీడీపీ తోనే సాధ్యమని కావలి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కావలి టీడీపీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ, పలు అనుబంధ సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కావలి అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కేకు ను కట్ చేసి మహిళలకు పంచి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం తెలుగుదేశం పార్టీ విశేషంగా కృషి చేసిందన్నారు. మహిళలకు రిజర్వేషన్లు, మహిళల పేరు మీదనే పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఓర్పు, సహనం కలిగిన వారు మహిళలు అని అన్నారు.. మహిళలకు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో మహిళలు ఉచితంగా సంవత్సరానికి 3 సిలిండర్లు ఇవ్వడం, బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతున్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ1500 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి మాట్లాడుతూ మహిళలకు టీడీపీ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నూతనంగా మహిళలకు "కలలకు రెక్కలు" పథకం టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రకటించడం జరిగిందని, ఇంటర్మీడియట్ పూర్తి అయ్యి చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేక వృత్తి విద్యాకోర్సులు చేయాలనుకునే వారికి ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి బ్యాంక్ లోన్ ద్వారా సహకారం అందివ్వడం జరుగుతుందని, దేశంలో ఎక్కడైనా చదువుకోవచ్చని, రుణం పై వడ్డీ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనికి సంబందించిన రిజిస్ట్రేషన్లు ప్రారంభం కావడం జరిగిందని, టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రుణాలు మంజూరు చేస్తామన్నారు. తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య మాట్లాడుతూ చంద్రబాబు ఆశీస్సులతో 2014 నుండి 2019 వరకు నేను కావలి మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ అనుబంధ, పలు విభాగాల మహిళలు పాల్గొన్నారు.

స్పందన అర్జీ పై విఆర్ఓ నిర్లక్ష్యం

సర్వ సభ్య సమావేశంలో రసాభాస
పరిష్కారానికి పట్టు బట్టిన వైస్ ఎంపిపి ఫజులు
మూకుమ్మడిగా కలెక్టర్ ను కలిసే యోచనలో సభ్యులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడులో గత సంవత్సరం నవంబర్ నెల 29 న సబ్ కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు నార్త్ ఎంపీటీసీ సయ్యద్ ఫజులు జగనన్న లేఔట్ నివాస యోగ్యంగా లేదని అధికారులకు తెలియచెప్పగా గృహనిర్మాణ శాఖ ధృవీకరించింది. ఈ విషయం పై అక్కడ ఇళ్ల స్థలాలు పొందిన వారికి న్యాయం చేయాలని స్పందనలో అర్జీ సమర్పించారు. 90 రోజులలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్వయానా సబ్ కలెక్టర్ ప్రజా ప్రతినిధికి హామీ ఇచ్చారు .సమస్య పరిష్కారం అవుతుంది అని ఎదురుచూస్తున్న సదరు అర్జీ దారునికి చేదు అనుభం ఎదురైంది. అతనికి ఏమి సమాచారం ఇవ్వకుండా ఎలాంటి పరిష్కారం చూపకుండా అర్జీని ముగించి వేయడం పై రెవిన్యూ సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఉన్న సభ్యులు ఈ విషయమై నేరుగా కలెక్టర్ కలిసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ మధ్య కాలం లో ఎన్నికల కారణం గా తరుచూ తసీల్దార్ లు మారుతూ ఉండటం తో సిబ్బంది నిర్లక్యం గా వ్యవహరిస్తున్నారు అని ఇలాంటి విషయాలు చూస్తే స్పష్టంగా కనిపిస్తోంది.

మహిళా వైద్యులను సత్కరించిన ఇన్సాఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అంతర్జాతీయ మహిళా దినో త్సవం సందర్భంగా గైనకాలజిస్ట్ డాక్టర్ యశోదర, మహిళా నాయకురాలు సోనును సన్మా నించిన ఇన్సాఫ్ నాయకులు.ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా అధ్య క్షులు అజీజ్ అహ్మద్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ నేడు మహిళలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. మహి ళలకు భద్రత లేదు మహాత్మా గాంధీ ఆనాడే చెప్పారు. ఏ రోజైతే మహిళ అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతుందో ఆ రోజే మా దేశానికి పూర్తి స్వాతంత్రం వచ్చినట్టు అని ఆ మహనీయుడు చెప్పారు. ఇవాళ చిన్నపిల్లలఅనిచూడకుండా క్రూర మృగాల మానభంగాలు చేస్తుంటే ప్రభుత్వాలు దుర్మార్గాలకు అంతం చేసే దిశగా కొత్త చట్టాలని తీసుకురావాలి. మనదేశంలో మహిళలకు పూర్తి భద్రత కలిగేలా రూపకల్పన చేసి మహిళలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా తల్లులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్, లతీఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా నాగారమ్మకు పూజలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థానిక ఉమ్మారెడ్డి గుంట కొండాయపాలెం సమీపంలోని శ్రీ నాగారమ్మ అమ్మవారికి కన్నుల పండువగ పూజలు నిర్వహించారు. దేవ స్థానం 10వ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గణపతి పూజ, గణపతి హెూమం, లక్ష్మీ హెూమం, నవగ్రహ మండపారాధన శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ అభిషేకాలు, శిఖర పూజ కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులకు తగు ఏర్పాట్లను నిర్వహించారు. నాగరమ్మ అమ్మవారికి అభిషేకాలు, శిఖర పూజ, నవగ్రహ మండపారాధన తదితర కార్యక్రమాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా వీక్షించి, పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు అరీఫాకు సన్మానం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవంలో డిల్లీ పార్లమెంట్‌లో పంచాయతీ నుండి పార్లమెంటులో తన వాగ్ధాటిని వినిపించి మండలానికి మంచి పెరు తెచ్చిన విద్యా వంతురాలు, రాష్ట్ర ఎస్సి,ఎస్టి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, ఉపాద్యాయురాలు,7వార్డు సభ్యురాలు, పట్టణ సచివాలయం కన్వీనర్ సయ్యద్ అరీఫాను డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు,విద్యార్దులు ఘనంగా సన్మానించారు.

సచివాలయంలో ఉత్తమ సేవలందిస్తున్న మహిళలకు సన్మానం

విశాలాంధ్ర-రాపూరు: జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాపూరు మేజర్ పంచాయతీలో మేజర్ పం చాయతీ వార్డు సభ్యులు సింగం శెట్టి గౌరమ్మ, మీనాక్షి, పెంచలమ్మలకు పంచాయతీలోని మూడు సచివాలయల్లో విధి నిర్వహణలో సేవ అందిస్తున్న 20 మంది మహిళల ఉత్తమ సేవ లకుగాను ఉత్తమ మహిళలుగా గుర్తించి వారిని సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని రాపూరు,మం డల జెసిఎస్ ఇంచార్జ్ లక్ష్మి నారాయ ణ రెడ్డి,రాపూరుమేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ, రాష్ట్ర ఎస్సి,ఎస్టి,బిసి,మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు, రాపూ రు సచివాలయ కన్వీనర్ సయ్యద్ అరీఫా లు వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ సిపి నా యకులుబొమ్మిరెడ్డి రమణా రెడ్డి, గెడ్డం వేంకట్రామణారెడ్డి, భూపతి జయరా మయ్య, వరబాబు, సన్మాన కార్యక్ర మంలో పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు బద్వేల్ రోడ్డు క్రాస్ రోడ్ సమీపంలో వెలసియున్న సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఫణీంద్ర శర్మ సంగమేశ్వరులకు శివపార్వతలను పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు . అనంతరం శివపార్వతలను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ మండపంలో కొలువు తీర్చినారు . శివపార్వతుల కళ్యాణమను ఫణీంద్ర శర్మ ,మనోజ్ శర్మ, సాయి శర్మలు వేదమంత్రాలతో సాంప్రదాయపద్ధంగా శివపార్వతుల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెట్టి సురేంద్ర పవిత్ర దంపతులు నిర్వహించారు. మనుబోలు యూత్ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాదిగా స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించి భక్తులు ఆనంద భరితులైనారు

మహిళా డాక్టర్లకు ఘన సన్మానం

విశాలాంధ్ర కందుకూరు రూరల్ :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కందుకూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శకుంతల ని,, మాజీ సూపర్డెంట్ డాక్టర్ ఇంద్రాణి ని మరియు మహిళా డాక్టర్ల ను ఘనంగా సన్మానించి మెమెుంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలు తమ ఇంటిని చక్క పెట్టుకుంటూనే సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్నారని అన్నారు. అటువంటి మహిళా మణులందరికీ ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ సమాజంలో నిరంతరం సేవలందిస్తున్న చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు,ఇన్నమూరి శ్రీనివాసులు,చీదెళ్ళ కృష్ణ ను డాక్టర్ల తరపున అభినందించారు. సమాజంలో నిరంతరంగా ఇలానే సేవలందించాలని ఇంద్రాణి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, సభ్యులు ఇన్నమూరి శ్రీనివాసులు,చీధెళ్ళ కృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం వార్డు పర్యటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 47, 48వ డివిజన్ శాఖ పరిధిలోని కోటమిట్ట, మెక్లిన్స్ రోడ్డు, మున్సిపల్ క్వార్టర్స్ జండా వీధి సెంటర్ ప్రాంతాల్లో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపికి వంతపాడుతున్నవైసిపి,తెలుగుదేశం, జనసేనలను ఓడించాలని, సిపిఎం అభ్యర్థిని ఆదరించాలని కోరుతూ ఈ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలంరమేష్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులుఎం మోహన్రావు, మాదాల వెంకటేశ్వర్లు, కత్తిశ్రీనివాసులు,పి చంద్రారెడ్డి,జి నాగేశ్వరరావు, పి సూర్యనారాయణ, ఏ శ్రీనివాసులు, మూలం ప్రసాద్, కెవిరమణారెడ్డి,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మదేవం లోని కామాక్షి సమేత శ్రీ కైలాస నాగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పైనాపురంలోని శ్రీ భోగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలను నిర్వహించారు. ముత్తుకూరులోని శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈపూరులోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు చైర్మన్ దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి తెలిపారు.

మహిళలు ఉన్నత స్థితిలో ఉన్నా వీడని భయాందోళన

నారాయణ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అజయ్ రోనాల్డ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మహిళలు అని రంగాల్లోముందున్నారనిఅయినా ఇక భయానికిలోనవుతున్నారు లోనవుతున్నారని నారాయణ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ అజయ్ రోనాల్డ్ అన్నారు ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు టౌన్ హాల్లోని రీడింగ్ రూమ్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగ్గా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షణ రక్షణ రంగంలో శాస్త్రీయ రంగంలో సాహితీ సంస్కృతిగా రంగాల్లో కూడా మహిళలు ఉన్నత స్థాయికి చేరడం అభినందనీయమన్నారు గ్రామాల్లో మొదటి నుంచి కూడా వ్యవసాయం కుటీర పరిశ్రమలు గ్రామీణ పరిశ్రమంలో మహిళలే ముందుంటున్నారని ఆయన పేర్కొన్నారు ఒమేగా ప్రైడ్ మినిస్ట్రీ ద్వారా చైర్పర్సన్ డాక్టర్ గ్లోరీ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఆయనే అభినందించారు.ముఖ్యంగా విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిన వారిని ఈరోజు సత్కరించడం గొప్ప విషయం అన్నారు మహిళలను సత్కరించడం సన్మానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ఈ సంవత్సరం రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన పరేడ్లో అన్ని విభాగాల్లో మహిళలు నాయకత్వం వహించడంతో ప్రపంచం మొత్తం భారతదేశం వైపుఈ సంవత్సరం రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన పరేడ్లో అన్ని విభాగాల్లో మహిళలు నాయకత్వం వహించడంతో ప్రపంచం మొత్తం భారతదేశ వైపు చూడడం జరిగిందని ఆయన పేర్కొన్నారు వివిధ రంగాల్లో సేవ చేసిన వారిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ జయప్రకాష్ సుపీరియర్ సిస్టర్ బెటేలియా డాక్టర్ గ్లోరీ సిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళాలోకానికి అండగా తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు... ఈ సం దర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు.టిడిపి కార్యాలయంలో జరిగిన వేడుకలకు పెద్ద ఎత్తున తర లివచ్చిన మహిళలు... కేక్ కట్ చేసి మహిళలకు తినిపించిన నాగేశ్వ రరావు సతీమణి సౌజన్య మహిళలకు ఆస్తిలో సమాన వాటా, చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ.ఈ కార్యక్రమంలో కందు కూరు పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటూరి రాజేష్ ఆఫీసులో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : మహిళా దినోత్సవం సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరు రాజేష్ ఆదేశాలతో పార్టీ ఆఫీసులో మహిళా దినోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి. కామేశ్వరమ్మ సాంస్కృతిశాఖ నుండి పి.సుజాత కార్మిక శాఖ నుండి ఆర్ పద్మ రైతు మహిళా శాఖ నుండి పి సుజాత మాజీ ఎంపీపీ కందుకూరు ఏపీసి ఆర్టిసి కండక్టర్ కండక్టర్ శ్రీదేవి డాక్టర్ శర్వష్ట రెడ్డి ముస్లిం మైనారిటీ యస్ క్ జానబీ సభకు పెద్దలుగా నిలిచిన పెద్దలు మహిళా దినోత్సవం గురించి ప్రసంగించిన కామేశ్వరమ్మ 92 సంవత్సరాలు వృద్ధురాలు అందరూ ఆమెకు పాదాభివందనాలు చేసుకున్నారు అనంతరం మహిళలందరూ పెద్ద వాళ్ళందరినీ పుష్ప గుచ్చాలు దృశ్యాలువాలతో సత్కరించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిటిపి ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని స్థానిక బాబు జగ్జీవన్ రావు భవన్‌లో బహుజన టీచర్స్ అసోసి యేషన్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడు కలు బిటిఏ నెల్లూరు జిల్లా మహిళా కార్యదర్శి భాగ్యమ్మ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిటిఏ రాష్ట్రప్రధాన కార్యదర్శి చిట్టేటి.రమేష్,మహిళా కార్యదర్శి మెరిస్టెల్లా ముఖ్య అతిథిగా విచ్చేశారు.మొదట పూలే, సావిత్రిబాయిపూలే, అంబేద్కర్ ,రమాబాయి అంబేద్కర్, మదర్ థెరిస్సా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రధాన వక్త స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలకు హక్కులు ప్రసాదించిన బాబాసాహెబ్ అంబేద్కర్నిఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. పద్మమాట్లాడుతూ బాలికలు ధైర్యంతో ముందుకు సాగాలని, సమాజంలో రుగ్మతల రూపుమాపే దానికి బాలికలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. బిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి రమేష్ మాట్లాడుతూ బాలికలు, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు నడ వాలని పిలుపు నిచ్చారు. జిల్లా బిటిఏ మహిళా కార్యదర్శి మేరీ మంజుల సౌజన్యంతో కళాశాలలో ప్రతిభ ఘనపరుస్తున్న బాలికలకు బహుమతులను అందజేశారు. ఆ తర్వాత వసతిగృహం వార్డెన్ సౌజన్య సిబ్బందిని బిటిఏమహిళా ఉపాధ్యాయినులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పల్లం వేణు గోపాల్, ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ,ఉపాధ్యక్షులు మనోజ్ కుమర్,లక్ష్మయ్య, కార్యదర్శి రఘు, జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నయ్య,అధ్యక్షులు మణి సుబ్బు, ప్రధాన కార్య దర్శిమాస ప్రసాద్, నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మల కృష్ణయ్య, రాజ్ శేఖర్, పద్మ, భారతి, సౌజన్య, శైలజ, వెంకట సిద్ధార్థ, రవీం ద్రనాథ్, డానియల్, రవి,మాధవ, కరుణాకర్,రమేష్,జయ లక్ష్మి,నరసింహా, ప్రసన్నకవిత, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సన్నారి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల ఎండ తీవ్రతను తట్టుకోవడం కోసం మజ్జిక పంపిణీ చేసినట్టు సురేష్ రెడ్డి చికెన్ సెంటర్ అధినేత సన్నారి సురేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మజ్జి గ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి మంచి పనికి సహాయం చేయడానికి ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎం నరసింహ నూకసానీ సురేంద్ర రత్నగిరి రాజు రత్నగిరి మాల్యాద్రి గౌడ పేరు సునీల్ ఆటో డ్రైవర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.